


# నిదుర లేవని దేవుడు

కె.వి.ఎస్. అచ్యుతవల్లి

**వసంతోదయం. చల్లగాలికి మామిడి పూత రాలుతున్నది. ఉషఃకన్య, ఉజ్వల ప్రతాపుని ఆగమనాన్ని చూసి, లజ్జతో కందిపోతూ, ఉన్నత పర్వత శ్రేణి మాటుకు సంభ్రమంగా తప్పుకుంటోంది. శీతల నదీజలాల్లో సుస్నాతుడై పైకి లేస్తూన్న సూర్య భగవానుడు ఆకాశం మీద అరుణిమను చూసి, అది తన అనురాగమా ఉషో దేవి నుదుటి కెంపుల కుంకుమా? అని తెలియక విభ్రమచేతస్కుడౌతున్నాడు.**

నది వొడ్డునున్న దేవాలయ ప్రాంగణంలో. కాషాయాంబరాలు ధరించిన భిక్షువుల గుంపు బరువుగా కదులుతున్నది. దేవాలయం లోంచి సుప్రభాత గానం సమస్త సుప్త ప్రకృతిని చైతన్య పరిచేలా, ఉచ్చస్వరంలో నలుమూలలా శ్రవ్యమవుతున్నది. దేవతా విగ్రహం ముందర నున్న బంగారపు ప్రమిదలో ఆవునేతిని ఆవిరి చేస్తూన్న దీపపు వత్తి నిశ్చలంగా నిద్రపోతున్నట్లు నిలబడ్డ నిలువెత్తు నల్లరాతిలో మలచబడ్డ దేవప్రతిమ వైపు నిర్ఘాంతపోయి చూస్తున్నది. దేవప్రతిమ కళ్ళు బంగారపు రేకుతో తాపటం చేయటంవల్ల దీపపు క్రీనీడలు ప్రతిఫలిస్తూ భయంకరమైన వింతకాంతితో వెలుగుతున్నది.

జనం ఎడతెరిపి లేకుండా లోపలకు వస్తున్నారు. తోసుకుంటున్నారు. ఒకరి కాళ్ళు ఒకరు తొక్కుకుంటున్నారు. ప్రక్కన నడిచే వారిమీద విసుక్కుంటున్నారు. తడి బట్టలతో లోపలకొచ్చిన వారిని చూసి. పట్టు బట్టలు కట్టుకొన్నవారు మూతులు ముడుచుకుంటున్నారు. అందమైన యువతుల ముఖాల కోసం కళ్ళజోడుల్లోంచి నడివయసు కళ్ళు, క్రాపింగ్ కొసలోంచి యువకుల కళ్ళు చికిలించి చూస్తున్నాయి. ఖరీదైన నగల మెడలకోసం జేబుదొంగల కళ్ళు వెదుకుతున్నాయి.

తన ముందు దృశ్యమానమవుతున్న ఇంత కోలాహలాన్ని గమనించలేని దేవుడు నిశ్చలంగా నుంచునే నిద్రపోతున్నాడు. పూజారులు ఎదుట నిలబడి మైకులో గొంతులు చించుకుని సుప్రభాతం చదువుతూంటే కూడా మేలుకోని దేవుడు ఎక్కడనో మైళ్ళ దూరంలో ఒక అట్టముక్కకి దీప ధూప నైవేద్యాలు పెట్టి మేలుకొమ్మంటే ఆ స్వామికి నిద్ర మెలుకువ వస్తుందా? దేవాలయంలో ఏకధాటిగా మ్రోగిస్తున్న జేగంటకి గాలిగోపురంలోని పావురాలు ఆకాశంలోకి ఎగిరిపోతున్నాయి.

"అమ్మా !" అన్నది ఆరేళ్ళ ఆశ జన సమూహంలో నలిగిపోతూ.

"ఏమిటి !" అన్నది తల్లి.

"ఏమిటమ్మా ! ఈగోల" అన్నది ఆశ.

"తప్పు తల్లీ ! గోలకాదు. దేముడికి పూజ" అన్నది తల్లి.

"పూజంటే. నువ్వు వంటింట్లో ఫొటోకి చేస్తావ్ అదేనా !"

"ఆఁ అదే" కూతురి తెలివికి మెచ్చుకుంది తల్లి.

"ఎందుకమ్మా పూజ ?"

ఏమని చెప్పాలో తోచలేదు తల్లికి. యుగయుగాలుగా పండితుల మొదలు, పామరుల దాకా ఎదుర్కొనే జటిల ప్రశ్న !

"చెప్పవేఅమ్మా ! ఎందుకు పూజ ? పూజంటే ఏమిటి !" పట్టినపట్టు విడువదు ఆశ.

"కోరికలు నెరవేరటానికి పూజలు చేస్తారు. పూజంటే పూవులతో అలంకరించటం. ఫలహారాలు నైవేద్యం పెట్టటం" ఎంతో వివరంగా చెప్పాననుకున్నది తల్లి.

"అమ్మా !" అన్నది ఆశ.

"ఏమిటి ?"

"కోరికలంటే ఏమిటి ?" అని మళ్ళీ వేసింది. దాని ప్రశ్నలకి జవాబులు చెప్పటం రానురానూ అసాధ్యమౌతున్నది తల్లికి. అయినా తనకాలం గడవటానికి వేరుగత్యంతరంలేదు తల్లికి. అంచేత సంభాషణ కొనసాగించింది.

"కోరిక అంటే ఏదైనా కావాలనుకోవటం. నీకు బిళ్ళలూ. బిస్కట్లు తినాలనుంటుందా ? అది కోరికన్నమాట"

"అవి తీరటానికి పూజ చేస్తారా అమ్మా! అయితే నా పుట్టింరోజున నువ్వు నాకు పూజ చేస్తావెందుకన్నీ ?"

"ఛీ ! నీ ముఖం ! నీకు నేను పూజ చేయటమేమిటి ?"

"అబద్దం చెప్పకు అమ్మా ! అరోజు నువ్వు నాకు జడలో పూలుకట్టి, బొట్టెట్టి నైవేద్యం పెట్టలేదా !"

కూతురి జ్ఞాపకశక్తికి ఆశ్చర్యపడింది తల్లి. దాని తార్కికశక్తికి విస్తుపోయింది కూడా.

"అయితే నీ కోరికలు నేను తీర్చానా అమ్మా ?" తల్లి తనకి పూజచేసి, నైవేద్యం పెట్టింది మరి. తను తల్లికోరిక తీర్చిందో లేదో మరి ఆపిల్లకి తెలియదా !

తల్లి కళ్ళవెంట ఆనందబాష్పాలు జలజల రాలాయి.

"నా కోరికలు నువ్వు పెద్దయింతర్వాత తీరుస్తావు తల్లీ" అన్నది ఎత్తుకుని ముద్దు పెట్టుకుంటూ.

"పెద్దంటే ఎంతమ్మా ! నీ అంతా?" అన్నది ఆశ.

"అవును తల్లీ ! చప్పున పెద్దదాన వవ్వాలని దేముడికి దండం పెట్టుకో" అన్నది తల్లి.

"అమ్మా ! దేముడు మాట్లాడడేం ! ఇంత గొడవ గొడవగా వున్నా, చెవులు గింగుర్లు పెట్టుతోన్నా, అల్లాగే నించున్నాడేం ? అదే మా మాష్టరయితే గట్టిగా మాట్లాడే పిల్లని బెంచీ ఎక్కించి, రోజంతా నించోపెట్టేస్తారు" అన్నది.

"దేముడు నిద్రపోతున్నాడు తల్లీ !" అన్నది తల్లి.



"నిద్రపోతేమటుకు ఇంత గొడవకి మెలుకువ రాదేం మరి ! అయితే ముసలాళ్ళ నిద్రా !"

ఆశ నాలుగేళ్ళ పిల్లగా వున్నప్పుడు వాళ్ళ అమ్మమ్మ చనిపోయింది. ఎంత పిలిచినా పలకదేమని ఆశ ఏడవటం ప్రారంభించింది. ఆవిడ నిద్రపోతోందని, ముసలాళ్ళు నిద్రపోతే మరి లేవరనీ చెప్పి తల్లి సముదాయించింది. అది జ్ఞాపకాని కొచ్చింది ఆశకి.

"ఛీ ! తప్పు ! దుడుకుపిల్లా !" విసుక్కుంది తల్లి.

"ఆఁ ! అన్నీ అబద్ధాలేనీవి! అమ్మమ్మలాగే దేముడుకూడా నిద్రపోతున్నాడు. అమ్మమ్మకూడా ఇల్లాగే కళ్ళు తెరిచి నిద్రపోయింది. దేముడూ అంత ధగధగా మెరిసే కళ్ళెట్టుకుని చూస్తూనే నిద్రపోతున్నాడు"

"వూరుకోవే దరిద్రపుపిల్లా !" కోపంగా అన్నది తల్లి. ఆశ ముఖం చిన్నబోయింది.

## మృగరాజసం

అప్పుడే నిద్రలేచిన సింహం అలా షికారుగా తిరిగొద్దామని బయలుదేరింది. దోవలో ఒక పెద్దపులి ఎదురైంది. సింహం దాన్ని నిలేసి "నే నెవరో తెలుసా ?" అని అడిగింది.

"ఎవరేమిటిసార్. తమరు మృగరాజులు. వంవానసులు. హార్యషులు" అని భట్రాజులా పొగిడింది పెద్దపులి.

"సరే పో" అని, సింహం ముందుకు సాగింది. కొంతదూరం పోయాక తోడేలు ఎదురైంది. దాన్నికూడా సింహం అడిగింది "నే నెవరో తెలుసా ?"

తోడేలు నక్కలా వణికిపోతూ "త-త-తమరు తెలియకేమండి. పలినోరు, దొడ్డ పెబువులు రచ్చించాలి" అంది.

"అంచేత వెళ్ళొ నీదారి న్నువ్వు" అని సింహం ఇంకా ముందుకు పోయింది.

దారికడ్డంగా ఒక ఏనుగు నుంచుంది. సింహం దాని దగ్గిరకెళ్ళి "నే నెవర్నో తెలుసా ?" అంది.

ఏనుగు దానికేసి ఓరగా చూసింది. తొండంతో లుంగచుట్టి సింహాన్ని ఎత్తి గిరాటేసింది.

సింహం ఒళ్ళు దులుపుకుంటూ లేచి "తెలియకపోతే తెలియదనచ్చుగా ? ఎత్తి పడెయ్యాలేమిటి బడాయిగా ?" అని రీవిగా వెళ్ళిపోయింది.

అయినా దాని ఆలోచన ఆగిపోలేదు. బహుశా దేముడికి చెముడేమో ! అపును ముమ్మాటికీ దేముడికి చెముడొచ్చి వుంటుంది. తమ ఇంటిదగ్గర బఠాణీలూ వేరుశనక్కాయలు అమ్మే మామ్మకి బ్రహ్మ చెముడు.

"కాణీ బఠాణీ లియ్యి మామా !" అంటుంది తను.

"అరువియ్యను" అంటుంది ఆముసల్ది. ఇంక నోరెట్టుకుని ఈ పూజారులకన్న ఎక్కువగా అరుస్తుంది ఆశ.

"కాణీ ఇదుగో మామ్మా ! బఠాణీలు ఇయ్యి" అంటుంది గట్టిగా రెండు నయాపైసల నాణెం ఇస్తూ. కాని ఆచిన్న నాణెం అంటే ఒక శతాబ్దిని పూర్తిచేసిన ఆ ముసలమ్మకి నమ్మకం వుండదు.

"చిన్నకాణీకి ఇయ్యను. పెద్దకాణీ తెచ్చుకో ! చిల్లిది తెచ్చావా అసలు ఒక్కగింజకూడా ముట్టుకోనియ్యను" అంటుంది ఆ ముసల్ది. రెండు నయాపైసల నాణెం కన్న, చిల్లికాణీకన్న పూర్వకాలపు పెద్ద రాగి కాణీ మంచిది అని దాని దృఢ విశ్వాసం.

కాని ఆ కాణీలు ఆశకి ఇంట్లో దొరకవు. అలవాటుగా "కాణీయ్యవే అమ్మా !" అని గునిస్తే తల్లి రెండునయాపైసల నాణెం పడేస్తుంది ఈమామ్మ ఇక్కడపేచీ.

"అమ్మా ! పెద్దకాణీయ్యవే !" అంటుంది తల్లితో. పెద్దకాణీ అంటే తల్లికి అర్థంకాదు అంచేత మళ్ళీ ఇంకో రెండు నయాపైసల నాణెం పడేసి ఆశా గొడవ వదిలించుకుంటుంది. ఆశా మంచిచురుకైనది. అన్నమాటలకి అతుకులు పెట్టి పొడిగించుకుంటుంది. అంచేత మళ్ళీ మామ్మ దగ్గరికి వెళ్ళి—

"మామ్మా ! ఇదిగో ఇంకో కాణీ తెచ్చాను. పెద్ద కాణీకి ఈ చిన్న కాణీలు రెండట ! అమ్మ చెప్పింది" అంటుంది. తన తెలివితేటలతో మామ్మవి బోల్తాకొట్టించానని మురిసిపోతుంది ఆశా. ఇంక అసలు బేరంలోకి వస్తుంది మామ్మ.

"ఏమిటి అంటావు ? ఈచిన్న కాణీలు పెద్దకాణీకి రెండన్నమాట. నిజమే అన్న మాట ! అయితే మరి మరమరాలు ఇవ్వేళ తేలేదే అమ్మాయ్ !" అంటుంది.

"సిబోడి మరమరా లెవరికి కావాలే మహాతల్లీ ! చప్పగా ఏడుస్తాయ్ ! వెధవ మరమరాలు" అనుకుని.

"బఠా లియ్యి మామ్మా" అని గట్టిగా అరుస్తుంది ఆశా.

అయినా వినబడితేగా !

"వేరుశనక్కాయలు ఈ కాణీ డొక్కులో నాలగుకూడా పట్టవే పిల్లా ! బఠాణీలు కొలుస్తాను" అని చిన్న సీనారేకు డొక్కుతో, ఆశా గౌనువడిలో బఠాణీ గింజలు పోసి. అమాయకులైన పిల్లల్ని మోసపుచ్చటం తనకి యిష్టంలేనట్లు ముఖం పెడుతూ ఒక వేరుశనక్కాయ కూడా కొసరు వేస్తుంది మామ్మ. చెముడుమామ్మ. దానిదగ్గర సీనారేకు డొక్కులు మూడున్నాయి. కాణీ డొక్కు, అర్ధణా డొక్కు, అణా డొక్కు. అణా డొక్కుతో తనెప్పుడూ కొనుక్కోలా! "మర్చిపోయా కోరికలు దేముడు తీరుస్తాడన్నది కదూ అమ్మ. ఏదన్నా అడగాలి దేముణ్ని. చెముడు దేముణ్ని" అనుకుంది ఆశ. మళ్ళీ మెరుపుగా ఇంకో ఆలోచన వొచ్చింది ఆశాకి.

"అమ్మా ! దేముడికి పూజచేస్తావేమిటే ?" అన్నది ఆశ.

"అయిపోయిందమ్మా పూజ." అన్నది తల్లి.

"ఏం నైవేద్యం పెట్టావే !"

"కొబ్బరికాయి కొటాను తల్లీ." అన్నది తల్లి. తల్లిచేతిలో సగం కొబ్బరి చిప్పని చూసింది ఆశా.

"అమ్మా ! కాయకొట్టితే. సగం చిప్పే ఇచ్చేదేమే దేముడు ?"

"పూజారి సగం తీసుకుంటాడు."

"ఇక్కడ చేయొద్దు పూజ అమ్మా ఇక్కడ పూజచేస్తే కాణీలు, కొబ్బరి చిప్పలూ పూజారి తీసుకుంటాడు. ఇంట్లోనే చేసుకుందాం ఏమ్మా" అన్నది. "అల్లాగేలే: వూరుకో" అన్నది తల్లి విసుగా. ఆశా చుట్టూ చూసింది అంతా అమ్మంత మనుష్యులు తను తల్లి మోకాలిదగ్గర కొచ్చింది. అమ్మంతయితే కాని తను తల్లి కోరికలు తీర్చలేదు.

"అమ్మా ! దేముడు నిద్రపోతున్నాడన్నావు. నిద్రపోటంకాదే ! బహుశా చెముడొచ్చి వుంటుంది" మళ్ళీ మొదలెట్టింది.

"తప్పు. నీ కిల్లాంటి పాడుమాటలు వస్తున్నాయేమి టివ్వాళ ?"

"పోన్లే అమ్మా ! నీకంతా కోపమే. నా మాట అబద్ధం అయితే నువ్వే దేముడితో మాట్లాడు. చూద్దాం"

"ఇంతమందిలో మాట్లాడదు తల్లీ !"

"ఏం మాట్లాడితే ? భయమా !"

"దేముడికి భయమేమిటే వెర్రితల్లీ ! పద బయటికి" అన్నది తల్లి. తల్లితో నడుస్తూందన్న మాటేకాని దాని మనస్సుకి తృప్తిలేదు. ఏవో సంశయాల వలలో ఆ పసి మనస్సు పరిభ్రమిస్తున్నది. ఆలయ ప్రాంగణంనాటి బయటకు వచ్చారు తల్లీ, కూతురూ. రోడ్డు కిరుప్రక్కలా బారులుతీరి కూర్చున్న ముష్టివాళ్ళని చూసింది ఆశ.

"అమ్మా ధర్మం ! బాబూ ! నాల్రోజుల బట్టి అన్నం లేదు నాబయ్యా !" అంటూ వచ్చేపోయే వాళ్ళ కాళ్ళకి అడ్డంగా చేతులు చాపుతూ దీనంగా అరుస్తున్నారు. ఆశా తల్లి ఒక రెండు నయాపైసల నాణెం ఒకడికి ముష్టి వేసింది. దానితో మిగిలిన ముష్టివాళ్ళు ఒక్కసారిగా. "తల్లీ ధర్మం" అంటూ ఆశా తల్లిని పోనీకుండా చేతులు చాపటం మొదలెట్టారు.

"ఎందుకే మన్ని ఇల్లా అడుక్కుంటున్నారు. మన్ని అడిగేబదులు దేముణ్ని అడుక్కుంటే పోలా ! దేముడు కోరికలు తీరుస్తాడన్నావు కదా" అన్నది ఆశా.

"అతిగా మాట్లాడకు" అన్నది తల్లి.

ఆశా మాట్లాడలేదు. దానికి బాగా కోపం వచ్చింది. అమ్మ అన్నీ అబద్ధాలు చెప్తుంది. ఎందుకన్నో. అసలు అందరూ అబద్ధాల పుట్టలే. మాష్టారుమటుకు రాముడు దేముడు అన్నారు. మరి దేముడయితే హాయిగా కోవెల్లో కూర్చోలేక, అడవుల్లోకి పోవటమెందుకు ? పోతేమటుకు అక్కడ పెద్ద మేడ కట్టుకుని వుండకుండా. చెట్లక్రిందా పుట్లపైనా వుండటమేం ! సీతని రావణాసురుడెత్తుకొనిపోతే సుగ్రీవుడిని, అంజనేయుడిని బ్రతిమాలుకుని సైన్యాన్ని తయారుచేసుకుంటే కాని యుద్ధంచేయలేకపోయాడు. మేష్టారు ఇన్ని సందేహాలూ తీర్చలేరు.

వృత్తినే "రాముడు దేముడు అంటారు. "రామనామతారకం భక్తి ముక్తి దాయకం" అని ప్రతీ ఆదివారం భజన చేస్తారు. తన ప్రక్కింటి దేవానందం "ఏసుప్రభువు భగవంతు" డంటాడు. ఆయన ఎల్లాంటి రోగులైనా చేతితో తాకగానే వాళ్ళ రోగాలన్నీ మటుమాయమయ్యేవిట ! మరి తన కుంటికాలు మామూలు కాలుగా చేయమని అడక్కూడదూ ! ఏమిటో వాళ్ళకి ఏమీ జ్ఞాపకాలు వుండవు కాబోల్ను. ఆ దేముడు మాట్లాడేప్పుడే అన్నీ అడిగి తీసుకోవాలి. మళ్ళీ నిద్రలో పడితే ఎంతకీ లేవడు. అమ్మ నిద్రపోకుండానే తనకి కావల్సినన్ని చేగోడీలు అడిగి దాచుకోవటంలా ? అల్లాగే దేముడు మెలుకువగా వున్నప్పుడే మనకి కావల్సినవన్నీ అడిగి తీసుకోవాలి. కోరికలన్నీ తీరుస్తాడన్నదిగా అమ్మ ! ఇంటికి వచ్చాక ఆశా అరుగుమీద నించుంది. తల్లి లోపలికిపోయి పని చూసుకుంటున్నది. ఆకలిగా వున్న సూర్యుడు ఆకాశంమీదికి తొందర తొందరగా పరుగెడుతున్నాడు. పోస్టుమేన్ ఒక కవరు ఆశా నించున్న అరుగు మీదకు గిరాటెట్టి సైకిలుమీద తుర్రుమని వెళ్ళిపోయాడు. కవరు చేతిలో పుచ్చుకుని లోపలికి పరుగెత్తింది ఆశా.

"అమ్మా! అమ్మా! ఉత్తరం వచ్చిందే" అన్నది. తల్లి ఆత్రంగా కవరువిప్పి చదువుకుంది. సంతోషంతో ఆమె కళ్ళు మెరిశాయ్.

"ఎవరు వ్రాశారే ఉత్తరం ?"

"మీనాన్న !"

ఆశాకి జ్ఞాపకం వచ్చింది. ఒకరోజు తెల్లవారకట్టే లేచి నాన్న ఎక్కడికో వెళ్ళిపోయాడు. నాన్న వెళ్ళిపోతుంటే అమ్మ నాన్న కాళ్ళకు వంగి దండం పెట్టింది.

"నాన్న ఎక్కడికెళ్ళారే ?"

"యుద్ధం చేయటానికి వెళ్ళారు తల్లీ !" అన్నది. తల్లికి వంట చేయటం అయిపోయిందని గమనించింది ఆశా. ఇంక తీరిగ్గా మాట్లాడుతుంది.

"రామరావణ యుద్ధం అయిపోయింది కదే ? ఇంకా యుద్ధం ఎక్కడ ?"

"ఆ యుద్ధాలు మనం పుట్టకముందే అయిపోయాయి తల్లీ ! ఇది ఇంకోటి. మన ప్రాణాలమీదకు వచ్చిపడింది"

యుద్ధాలెప్పుడూ రాక్షసులకీ, దేవతలకీ అవుతాయని ఆశా బళ్ళో మేష్టారు చెప్పారు. అందేత దానికింకో సందేహం వచ్చింది.

"అమ్మా ! మనం రాక్షసులమా, దేవతలమా !"

"ఎందుకు !" నిర్ఘాంతపోయింది తల్లి.

"దేవతలమైతే, యుద్ధంలో జయం వస్తుంది"

"మనం దేవతలమే తల్లీ ! ఆ చైనా వాళ్ళే రాక్షసులు" అన్నది.

"చైనావాళ్ళంటే మామయ్యా?" అన్నది ఆశా. పట్నంనించి వచ్చే మామయ్య పొట్టిగా, లావుగా, తెల్లగా వుండేవాడు. చీమలాంటి సన్నటి కళ్ళు ! చైనావాడిలా వుంటాడు. "మీ పట్నం మామయ్య" అనేవాడు నాన్న. అయితే మామయ్య మంచాడేనే. వచ్చినప్పుడల్లా బోలెడన్ని చాకలెట్లు తెచ్చేవాడు ? ఎందుకని నాన్న యుద్ధానికి వెళ్ళినట్లు !"

"ఛీ ఛీ ! మామయ్యకాదమ్మా ! చైనా వాళ్ళు. మన శత్రువులు. హిమాలయాలని మంచుకొండలున్నాయి. అక్కడకొచ్చి పోట్లాడుతున్నారు"

"ఓ ! హిమాలయాలా! నాకు తెలుసులేవే. శివుడి అత్తారిల్లు కదూ" పెద్ద తెలుసున్నదానిలా అన్నది ఆశా.

"అవును"

"అయితే నాన్న ఎందుకు ? అక్కడ బోలెడంతమంది ఋషులూ, దేవతలూ, శివుడూ వున్నారుగా !"

"నాన్న ఒక్కరేకాదమ్మా ! నాన్న లాంటి వాళ్ళు చాలామంది వెళ్ళారు"

"నాన్నకూడా రాముడులాగే పుట్టి పెరికి అన్న మాట. అంత దేముడైన రాముడు రావణుడిమీద యుద్ధం చేయటానికి కోతుల్ని సాయం తీసుకువెళ్ళాడు. అమ్మా ! కోతులయితేనేనయం. మనుష్యులపై కెగిరి కళ్లూ ముక్కూ పీకేస్తాయ్. మనుష్యులేం చేయలేరు. అందులో మన రిక్షా వీరాయి అయితే ముందే పడిపోతాడు. మొన్న రిక్షా వీరాయిని ఆ దుండుముక్క భాగవతారు ఇలా తోసేసరికి అల్లా పడిపోయాడు వీరాయి. తల దగ్గిర రక్తం కారింపికూడా. అమ్మా ! చైనా వాళ్ళు భాగవతారులా వుంటారు కదూ"

"అల్లాగే వుంటారు"

"ఆ మంచుకొండల్లో ఎల్లా వుంటారే వాళ్ళు. ఐస్ ఫ్రూట్ ముక్క కాలిమీద పడితే తిమ్మిరెక్కిపోతుంది కదా !" నాన్న మీద జాలివేసింది ఆశాకి.

"ఫుణ్ణిరగ్గులు కప్పుకుంటారమ్మా వాళ్ళు !"

"అక్కడున్న దేవతలూ, శివుడూ, పార్వతీ కూడా వుణ్ణిరగ్గులు కప్పుకుని స్వాటర్లూ తొడుక్కోవాలి కాదుటే మరీ"

"కప్పుకుంటారులేవే !"

"అయితే తన కళ్ళముందు ఇంత యుద్ధం జరుగుతున్నా చూస్తూ వూరుకుంటాడేమే శివుడు ? తన మూడోకన్ను తెరిస్తే, వాళ్ళంతా కాలి మసైపోతారు కదే" దాని ప్రశ్నలకి జవాబులు చెప్పటం సామాన్యం కాదు. చెప్పినకొద్దీ అడుగుతుంది.

"అందుకనే తల్లీ ! ఈ పూజలన్నీ, గాఢనిద్రలో వున్న భగవంతుని మేల్కొల్పటానికే ఈ ఆవేదనా, ఈ ఆరాధనా" ఎంతో బాధతో అన్నది తల్లి.

"అయితే శివుడుకూడా నిద్రపోతున్నాడా ?"

"అవును తల్లీ !"

"శివుడు వెచ్చని రగ్గులో దూరి నిద్రపోతున్నాడన్న మాట. వెచ్చగా కప్పుకుంటే లేవబుద్ధవుతుందా అమ్మా ! నాకయినా అంతే. బడికి టైమయిపోతున్నా లేవబుద్ధవదు. ఈ దేముళ్ళందరూ పుట్టి బద్ధకస్తులే బాబూ ! శివుడు యుద్ధం జరుగుతోన్నా, నిద్రలేవడు. మన కోవెల్లో దేముడు పూజార్లు ఎంత గొంతులు చించుకుని పద్యాలు చదివినా నిద్రలేవడు. దేవానందం వాళ్ళ ఏసు ప్రభువుకూడా ప్రతి ఆదివారం గట్టిగా పాటలు పాడినా నిద్రలేవడు"

"తప్పమ్మా ! నిష్ఠగా మనం దేముణ్ణి ప్రార్థించితే తప్పకుండా నిద్రలేస్తాడు. అడిగినవన్నీ ఇస్తాడు" అన్నది ఆశా తల్లి.

"నిజంగానా !"

"నిజం"

ఆశా ఆలోచించింది. తను నిష్ఠగా ప్రార్థించాలన్నమాట. వాకిట్లోకి పోయి నించుంది. దేవాలయంలోంచి భక్తులు ఇళ్ళకి పోతున్నారు. చేతుల్లోని పళ్ళెరాల్లో, అరటిపళ్ళూ కొబ్బరి చిప్పలూ వున్నాయి. ఆశా కళ్ళు మూసుకొని రెండుచేతులూ జోడించింది.

"భగవంతుడా ! త్వరగా నిద్ర లేచిరా ! అక్కడ నాన్న చైనావాడిని చావగొట్టేటట్లు చెయ్యి ! తర్వాత దేవానందం కుంటికాలు బాగుచెయ్యి. మరేమో బట్టల్ల మాష్టు చెముడుకూడా నయంచెయ్యి ! ముష్టివాళ్ళకి

---

"నాలుగు కాళ్ళుండి నడవలేని దేది ?"

"కుర్చీ."

దరికీ అన్నాలు పెట్టు ! దేముడా నిద్ర లేచిరా !" అని భక్తిగా ప్రార్థించింది. "ఇవ్వాళ ఒక్కరోజు. రేపు తెల్లవారేసరికి దేముడు నిద్రలేచి. తను కోరిన కోరికలన్నీ తీర్చేస్తాడు" అని అనుకుంది ఆశా. ఆ నిశ్చింతతో ఆరాత్రి హాయిగా నిద్రపోయింది చిన్నారి ఆశా.

మర్నాడు ప్రాతఃకాలం దేవాలయం లోని జేగంటల గణ గణలకి వులిక్కిపడి లేచింది ఆశా. కళ్ళు నులుముకుంటూనే రోడ్డు మీదకు వచ్చింది ఆశా. దేవానందం కుంటు కుంటూ బజారుకు కాబోల్ను పోతున్నాడు అరే ! వాడికాలు బాగుచెయ్యలేదే దేముడు? చూసి ఆశ్చర్యపోయింది ఆశా. తెల్లవారి నందుకు సూచనగా చెట్లమీద పక్షి పిల్లలు ఆకలితో కిచకిచమంటున్నాయి ఆశా గబ గబా పోయి దేవాలయం ఎదుట నించుంది. దేవాలయం సందడిగా వుంది. వచ్చేవాళ్ళు వస్తున్నారు. పోయేవాళ్ళు పోతున్నారు. బిచ్చగాళ్ళు యథాప్రకారం "అమ్మా ధర్మం! బాబూ ధర్మం !" అంటూ అరుస్తున్నారు. వాళ్ళముందు పరిచిన గుడ్డల్లోకి పరీక్షగా చూసింది ఆశా. అన్నం కాదుకదా గుప్పెడు బియ్యమైనా లేవు. గిరుక్కుమని వెనక్కి తిరిగింది ఆశా. ఇంటికి వచ్చేస్తూంటే చెట్టు క్రింద మామ్మ. బటా జీల గంప క్రిందికి దించుకుంటున్నది. ఆశా మనస్సులో ఆఖరి ఆశ మెరిసింది. గబగబా ముసలమ్మ దగ్గరి కెళ్ళి "మామ్మా ! వొచ్చాను" అన్నది మెల్లిగా.

మామ్మ మాట్లాడలేదు.

"నేను వొచ్చాను మామ్మా !" గట్టిగా అరిచింది ఆశా.

"అల్లాగా ; ఎవరూ ? కళ్ళు ఆనటం లేదే పిల్లా ! అంది మామ్మ. నిర్ఘాంత పోయింది ఆశా. చెముడుతోబాటు గుడ్డి తనంకూడా వచ్చిందన్నమాట. మూగగా ఇంటికి వెళ్ళేసరికి తల్లి వెతుక్కుంటూ గుమ్మంలో నించుంది. ఆశాని చూడగానే-

"ప్రొద్దుటే ఎక్కడికెళ్ళావే తల్లీ ! పాలైనా త్రాగలేదు. ముఖం కడుక్కున్నావా ?" అన్నది ప్రేమగా.

తల్లి కాళ్ళని చుట్టేసుకుని బావురుమన్నది ఆశా. తల్లిని చూడగానే ఎక్కడలేని దుఃఖం వొచ్చింది ఆశాకి. తల్లి తను నిష్ఠగా ప్రార్థిస్తే దేముడు లేచి, అడిగినవన్నీ ఇస్తాడన్నది. అదంతా అబద్ధం అని తేలిపోయింది. అందరికీ తనంటే ముద్దు వస్తుందే ! ఇంటికెవరు వచ్చినా "చిన్నారి ఆశా !" అంటూ తన నెత్తుకుని ముద్దులాడుతూ చేతిలో బోలెడన్ని పిప్పరమెంట్లు పోస్తారే. అల్లాంటి తను దేముడి కెందుకు ముద్దు వేయలేదు. తన కన్న నిష్ఠగా ప్రార్థించిన వాళ్ళెవరు ?

"ఏమిటే తల్లీ ! ఏమయింది ?" గాబరాగా తల్లి ఆశాని ఎత్తుకుని హృదయానికి హత్తుకుంటూ అడిగింది.

ఆశా తల్లి కంఠాన్ని కౌగలించుకుని.

"అమ్మా ! దేముడు నిద్ర లేవలేదే ! నేను పిలిచినా నిద్ర లేవలేదే !" అంటూ బిగ్గరగా ఏడిచేసింది.





వసంతోదయం. చల్లగాలికి మామిడి పూత రాలుతున్నది. ఉషఃకన్య, ఉజ్వల ప్రతాపుని ఆగమనాన్ని చూసి,లజ్జతో కందిపోతూ, ఉన్నత పర్వతశ్రేణి మాటుకు సంభ్రమంగాతప్పుకుంటోంది. శీతల నదీజలాల్లో సుస్నాతుడై పైకి లేస్తూన్న సూర్య భగవానుడు ఆకాశం మీద అరుణిమను చూసి, అది తన అనురాగమా ఉషో దేవి నుదుటి కెంపుల కుంకుమా ? అని తెలియక విభ్రమచేతస్కుడౌతున్నాడు.

నది వొడ్డునున్న దేవాలయ ప్రాంగణంలో. కాషాయాంబరాలు ధరించిన భిక్షువుల గుంపు బరువుగా కదులుతున్నది. దేవాలయంలోంచి సుప్రభాత గానం సమస్త సుప్త ప్రకృతిని చైతన్య పరిచేలా, ఉచ్ఛస్వరంలో నలుమూలలా శ్రవ్యమవుతున్నది. దేవతా విగ్రహం ముందర నున్న బంగారపు ప్రమిదలో ఆవునేతిని ఆవిరి చేస్తూన్న దీపపు వత్తి నిశ్చలంగా నిద్రపోతున్నట్లు నిలబడ్డ నిలువెత్తు నల్లరాతిలో మలచబడ్డ దేవప్రతిమవైపు నిర్ఘాంతపోయి చూస్తున్నది. దేవప్రతిమ కళ్ళు బంగారపు రేకుతో తాపటం చేయబడంవల్ల దీపపు క్రీనీడలు ప్రతిఫలిస్తూ భయంకరమైన వింతకాంతితో వెలుగుతున్నది.

జనం ఎడతెరిపి లేకుండా లోపలకు వస్తున్నారు. తోసుకుంటున్నారు. ఒకరి కాళ్ళు ఒకరు తొక్కుకుంటున్నారు. ప్రక్కన నడిచే వారిమీద విసుక్కుంటున్నారు. తడి బట్టలతో లోపలకొచ్చిన వారిని చూసి.పట్టు బట్టలు కట్టుకొన్నవారు మూతులు ముడుచుకుంటున్నారు. అందమైన యువతుల ముఖాల కోసం కళ్ళజోడుల్లోంచి నడివయసుకళ్ళు, క్రాపింగ్ కొనలోంచి యువకుల కళ్ళు చికిలించి చూస్తున్నాయి. ఖరీదైన నగల మెడలకోసం జేబుదొంగల కళ్ళు వెదుకుతున్నాయి.

తన ముందు దృశ్యమానమవుతున్న ఇంత కోలాహలాన్ని గమనించలేని దేవుడు నిశ్చలంగా నుంచునే నిద్రపోతున్నాడు పూజారులు ఎదుట నిలబడి మైకులో గొంతులు చించుకుని సుప్రభాతం చదువుతూంటే కూడా మేలుకోని దేవుడు ఎక్కడనో మైళ్ళ దూరంలో ఒక అట్టముక్కకి దీప ధూప నైవేద్యాలు పెట్టి మేలుకొమ్మంటే ఆ స్వామికి నిద్ర మెలుకువ వస్తుందా ? దేవాలయంలో ఏకధాటిగా మ్రోగిస్తున్న జేగంటకి గాలిగోపురంలోని పావురాలు ఆకాశంలోకి ఎగిరిపోతున్నాయి.

"అమ్మా !" అన్నది ఆరేళ్ళ ఆశ జన సమూహంలో నలిగిపోతూ.

"ఏమిటి !" అన్నది తల్లి.

"ఏమిటమ్మా ! ఈగోల" అన్నది ఆశ.

"తప్పు తల్లీ ! గోలకాదు. దేముడికి పూజ" అన్నది తల్లి.

"పూజంటే, నువ్వు వంటింట్లో ఫొటోకి చేస్తావ్ అదేనా !"

"ఆఁ అదే" కూతురి తెలివికి మెచ్చుకుంది తల్లి.

"ఎందుకమ్మా పూజ ?"

ఏమని చెప్పాలో తోచలేదు తల్లికి. యుగయుగాలుగా పండితుల మొదలు, పామరులదాకా ఎదుర్కొనే జటిల ప్రశ్న !

"చెప్పవేఅమ్మా ! ఎందుకు పూజ ? పూజంటే ఏమిటి !" పట్టినపట్టు విడువదు ఆశ.

"కోరికలు నెరవేరటానికి పూజలు చేస్తారు. పూజంటే పూవులతో అలంకరించటం. ఫలహారాలు నైవేద్యం పెట్టటం" ఎంతో వివరంగా చెప్పాననుకున్నది తల్లి.

"అమ్మా !" అన్నది ఆశ.

"ఏమిటి ?"

"కోరికలంటే ఏమిటి ?" అని మళ్ళీ వేసింది. దాని ప్రశ్నలకి జవాబులు చెప్పటం రానురానూ అసాధ్యమౌతున్నది తల్లికి. అయినా తనకాలం గడవటానికి వేరుగత్యంతరంలేదు తల్లికి. అంచేత సంభాషణ కొనసాగించింది.

"కోరిక అంటే ఏదైనా కావాలనుకోవటం. నీకు బిళ్ళలూ, బిస్కట్లు తినాలనుంటుందా ? అది కోరికన్నమాట"

"అవి తీరటానికి పూజ చేస్తారా అమ్మా! అయితే నా పుట్టినరోజున నువ్వు నాకు పూజ చేస్తావెందుకని ?"

"ఛీ ! నీ ముఖం ! నీకు నేను పూజ చేయటమేమిటి ?"

"అబద్ధం చెప్పకు అమ్మా ! ఆరోజు నువ్వు నాకు జడలో పూలుకట్టి, బొబ్బట్లు నైవేద్యం పెట్టలేదా !"

కూతురి జ్ఞాపకశక్తికి ఆశ్చర్యపడింది తల్లి. దాని తార్కికశక్తికి విస్తుపోయింది కూడా.

"అయితే నీ కోరికలు నేను తీర్చానా అమ్మా ?" తల్లి తనకి పూజచేసి, నైవేద్యం పెట్టించి మరి. తను తల్లికోరిక తీర్చిందో లేదో మరి ఆపిల్లకి తెలియరా !

తల్లి కళ్ళవెంట ఆనందబాష్పాలు జలజల రాలాయి.

"నా కోరికలు నువ్వు పెద్దయింతర్వాత తీరుస్తావు తల్లీ" అన్నది ఎత్తుకుని ముద్దు పెట్టుకుంటూ.

"పెద్దంటే ఎంతమ్మా ! నీ అంతా?" అన్నది ఆశ.

"అవును తల్లీ ! చప్పున పెద్దదాన నవ్వాలని దేముడికి దండం పెట్టుకో" అన్నది తల్లి.

"అమ్మా ! దేముడు మాట్లాడడేం ! ఇంత గొడవ గొడవగా వున్నా, చెవులు గింగుర్లు పెట్టుతోన్నా, అల్లాగే నించువున్నాడేం ? అదే మా మాష్టరయితే గట్టిగా మాట్లాడే పిల్లని బెంచీ ఎక్కించి, రోజంతా నించోపెట్టేస్తారు" అన్నది.

"దేముడు నిద్రపోతున్నాడు తల్లీ !" అన్నది తల్లి.

"నిద్రపోతేమటుకు ఇంత గొడవకి మెలుకువ రాదేం మరి ! అయితే ముసలాళ్ళ నిద్రా !"

ఆశ నాలుగేళ్ళ పిల్లగా వున్నప్పుడు వాళ్ళ అమ్మమ్మ చనిపోయింది. ఎంత పిలిచినా పలకదేమని ఆశ ఏడవటం ప్రారంభించింది. అవిడ నిద్రపోతోందని. ముసలాళ్ళు నిద్రపోతే మరి లేవరనీ చెప్పి తల్లి సముదాయించింది. అది జ్ఞాపకానికొచ్చింది ఆశకి.

"ఛీ ! తప్పు ! దుడుకుపిల్లా !" విసుక్కుంది తల్లి.

"ఆఁ ! అన్నీ అబద్ధాలేనీవి ! అమ్మమ్మలాగే దేముడుకూడా నిద్రపోతున్నాడు. అమ్మమ్మకూడా ఇల్లాగే కళ్ళు తెరిచి నిద్రపోయింది. దేముడూ అంత ధగధగా మెరిసే కళ్ళెట్టుకుని చూస్తూనే నిద్రపోతున్నాడు"

"వూరుకోవే దరిద్రపుపిల్లా !" కోపంగా అన్నది తల్లి. ఆశ ముఖం చిన్నబోయింది.

## మృగరాజసం

అప్పుడే నిద్రలేచిన సింహం అలా షికారుగా తిరిగొద్దామని బయలుదేరింది. దోవలో ఒక పెద్దపులి ఎదురైంది. సింహం దాన్ని నిలేసి "నే నెవరో తెలుసా ?" అని అడిగింది.

"ఎవరేమిటిసార్. తమరు మృగరాజులు. పంచాననులు. హర్యక్షులు" అని భట్రాజులా పొగిడింది పెద్దపులి.

"సరే పో" అని, సింహం ముందుకు సాగింది. కొంతదూరం పోయాక తోడేలు ఎదురైంది. దాన్నికూడా సింహం అడిగింది "నే నెవరో తెలుసా ?"

తోడేలు నక్కలా వణికిపోతూ "త-త-తమరు తెలియకేమండి. ఏలినోరు, దొడ్డ పెబువులు రచ్చించాలి" అంది.

"అంచేత వెళ్ళొ నీదారి న్నువ్వు" అని సింహం ఇంకా ముందుకు పోయింది.

దానికడ్డంగా ఒక ఏనుగు నుంచుంది. సింహం దాని దగ్గిరకెళ్ళి "నే నెవరో తెలుసా ?" అంది.

ఏనుగు దానికేసి ఓరగా చూసింది. తొండంతో లుంగచుట్టి సింహాన్ని ఎత్తి గిరాటేసింది.

సింహం ఒళ్ళు దులుపుకుంటూ లేచి "తెలియకపోతే తెలియదనచ్చుగా ? ఎత్తి పడెయ్యాలేమిటి బడాయిగా ?" అని శీఘ్రంగా వెళ్ళిపోయింది.

అయినా దాని ఆలోచన ఆగిపోలేదు. బహుశా దేముడికి చెముడేమో ! అవును ముమ్మాటికీ దేముడికి చెముడొచ్చి వుంటుంది. తమ ఇంటిదగ్గర బటాణీలూ వేరుశనక్కాయలు అమ్మే మామ్మకి బ్రహ్మ చెముడు.

"కాణీ బటాణీ లియ్యి మామా !" అంటుంది తను.

"అరువియ్యను" అంటుంది ఆ ముసల్ది. ఇంక నోరెట్టుకుని ఈ పూజారులకన్న ఎక్కువగా అరుస్తుంది ఆశ.

"కాణీ ఇదుగో మామ్మా ! బటాణీలు ఇయ్యి" అంటుంది గట్టిగా రెండు నయాపైసల నాణెం ఇస్తూ. కాని ఆ చిన్న నాణెం అంటే ఒక శతాబ్దిని పూర్తిచేసిన ఆ ముసలమ్మకి నమ్మకం వుండదు.

"చిన్నకాణీకి ఇయ్యను. పెద్దకాణీ తెచ్చుకో ! చిల్లిది తెచ్చావా అసలు ఒక్కగింజకూడా ముట్టుకోనియ్యను" అంటుంది ఆ ముసల్ది. రెండు నయాపైసల నాణెం కన్న, చిల్లికాణీకన్న పూర్వకాలపు పెద్ద రాగి కాణీ మంచిది అని దాని దృఢ విశ్వాసం.

కాని ఆ కాణీలు ఆశకి ఇంట్లో దొరకవు. అలవాటుగా "కాణీయ్యవే అమ్మా !" అని గునిస్తే తల్లి రెండునయాపైసల నాణెం పడేస్తుంది ఈమామ్మ ఇక్కడపేచీ.

"అమ్మా ! పెద్దకాణీయ్యవే !" అంటుంది తల్లితో. పెద్దకాణీ అంటే తల్లికి అర్థంకాదు అంచేత మళ్ళీ ఇంకో రెండు నయాపైసల నాణెం పడేసి ఆశ గొడవ వదిలించుకుంటుంది. ఆశ మంచిచురుకైనది. అన్నమాటలకి అతుకులు పెట్టి పొడిగించుకుంటుంది. అంచేత మళ్ళీ మామ్మ దగ్గరికి వెళ్ళి—

"మామ్మా ! ఇదిగో ఇంకో కాణీ తెచ్చాను. పెద్ద కాణీకి ఈ చిన్న కాణీలు రెండట ! అమ్మ చెప్పింది" అంటుంది. తన తెలివితేటలతో మామ్మని బోల్తాకొట్టించానని మురిసిపోతుంది ఆశ. ఇంక అసలు బేరం లోకి వస్తుంది మామ్మ.

"ఏమిటి అంటావు ? ఈచిన్న కాణీలు పెద్దకాణీకి రెండన్నమాట. నిజమే అన్నమాట ! అయితే మరి మరమరాలు ఇవ్వేళ తేలేదే అమ్మాయ్ !" అంటుంది.

"నీబోడి మరమరా లెవరికి కావాలే మహాతల్లీ ! చప్పగా ఏడుస్తాయ్ ! వెధవ మరమరాలు" అనుకుని.

"బటా లియ్యి మామ్మా" అని గట్టిగా అరుస్తుంది ఆశ.

అయినా వినబడితేగా !

"వేరుశనక్కాయ ఈ కాణీ డొక్కులో నాలుగుకూడా పట్టవే పిల్లా ! బటాణీలు కొలుస్తాను" అని చిన్న సీనారేకు డొక్కుతో, ఆశ గౌనువడిలో బటాణీ గింజలు పోసి, అమాయకురాలైన పిల్లని మోసపుచ్చటం తనకి యిష్టంలేనట్లు ముఖం పెడుతూ ఒక వేరుశనక్కాయ కూడా కొసరు వేస్తుంది మామ్మ. చెముడుమామ్మ. దానిదగ్గర సీనారేకు డొక్కులు మూడున్నాయి. కాణీ డొక్కు, అర్ధణా డొక్కు, అణా డొక్కు. అణా డొక్కుతో తనెప్పుడూ కొనుక్కోలా ! "మర్చిపోయా కోరికలు దేముడు తీరుస్తాడన్నది కదూ అమ్మ. ఏదన్నా అడగాలి దేముణ్ని. చెముడు దేముణ్ని" అనుకుంది ఆశ. మళ్ళీ మెరుపుగా ఇంకో ఆలోచన వొచ్చింది ఆశాకి.

"అమ్మా ! దేముడికి పూజచేస్తావేమిటే ?" అన్నది ఆశ.

"అయిపోయిందమ్మా పూజ." అన్నది తల్లి.

"ఏం నైవేద్యం పెట్టావే ?"

"కొబ్బరికాయ కొట్టాను తల్లీ." అన్నది తల్లి. తల్లిచేతిలో సగం కొబ్బరి చిప్పని చూసింది ఆశ.

"అమ్మా ! కాయకొట్టితే, సగం చిప్పే ఇచ్చేదేమే దేముడు ?"

"పూజారి సగం తీసుకుంటాడు."

"ఇక్కడ చేయొద్దు పూజ అమ్మా ఇక్కడ పూజచేస్తే కాణీలు, కొబ్బరి చిప్పలూ పూజారి తీసుకుంటాడు. ఇంట్లోనే చేసుకుందాం ఏమ్మా" అన్నది. "అల్లాగేలే: ఊరుకో" అన్నది తల్లి విసుగా. ఆశ చుట్టూ చూసింది. అంతా అమ్మంత మనుష్యులు తను తల్లి మోకాలిదగ్గర కొచ్చింది. అమ్మంతయితే కాని తను తల్లి కోరికలు తీర్చలేదు.

"అమ్మా ! దేముడు నిద్రపోతున్నాడన్నావు. నిద్రపోటంకాదే ! బహుశా చెముడొచ్చి వుంటుంది" మళ్ళీ మొదలెట్టింది.

"తప్పు. నీ కిట్లాంటి పాడుమాటలు వస్తున్నాయేమి టివ్వాళ ?"

"పోన్లే అమ్మా ! నీకంతా కోపమే. నా మాట అబద్ధం అయితే నువ్వే దేముడితో మాట్లాడు. చూద్దాం"

"ఇంతమందిలో మాట్లాడకు తల్లీ !"

"ఏం మాట్లాడితే ? భయమా !"

"దేముడికి భయమేమిటే వెర్రితల్లీ ! పద బయటికి" అన్నది తల్లి. తల్లితో నడుస్తూందన్న మాటేకాని దాని మనస్సుకి తృప్తిలేదు. ఏవో సంశయాల వలలో ఆ పసి మనస్సు పరిభ్రమిస్తున్నది. ఆలయ ప్రాంగణందాటి బయటకు వచ్చారు తల్లీ, కూతురూ. రోడ్డు కిరుప్రక్కలా బారులుతీరి కూర్చున్న ముష్టివాళ్ళని చూసింది ఆశ.

"అమ్మా ధర్మం ! బాబూ ! నాల్రోజులబట్టి అన్నం లేదు బాబయ్యా !" అంటూ వచ్చేపోయే వాళ్ళ కాళ్ళకి అడ్డంగా చేతులు చాపుతూ దీనంగా అరుస్తున్నారు. ఆశ తల్లి ఒక రెండు నయాపైసల నాణెం ఒకడికి ముష్టి వేసింది. దానితో మిగిలిన ముష్టివాళ్ళు ఒక్కసారిగా. "తల్లీ ధర్మం" అంటూ ఆశ తల్లిని పోనీకుండా చేతులు చాపటం మొదలెట్టారు.

"ఎందుకే మన్ని ఇల్లా అడుక్కుంటున్నారు. మన్ని అడిగేబదులు దేముణ్ని అడుక్కుంటే పోలా ! దేముడు కోరికలు తీరుస్తాడన్నావు కదా" అన్నది ఆశ.

"అతిగా మాట్లాడకు" అన్నది తల్లి.

ఆశ మాట్లాడలేదు. దానికి బాగా కోపం వచ్చింది. అమ్మ అన్నీ అబద్ధాలు చెప్తుంది. ఎందుకనో, అసలు అందరూ అబద్ధాల పుట్టలే. మాష్టారుమటుకు రాముడు దేముడు అన్నారు. మరి దేముడయితే హాయిగా కోవెల్లో కూర్చోలేక, అడవుల్లోకి పోవట మెందుకు ? పోతేమటుకు అక్కడ పెద్ద మేడ కట్టుకుని వుండకుండా, చెట్లక్రిందా పుట్లపైనా వుండటమేం ! సీతని రావణాసురుడెత్తుకొనిపోతే సుగ్రీవుడిని, ఆంజనేయుడిని బతిమాలుకుని సైన్యాన్ని తయారు చేసుకుంటే కాని యుద్ధంచేయలేకపోయాడు. మేష్టారు ఇన్ని సందేహాలూ తీర్చలేరు.

పుత్తినే "రాముడు దేముడు" అంటారు. "రామనామతారకం భక్తిముక్తిదాయకం" అని ప్రతీ ఆదివారం భజన చేస్తారు. తన ప్రక్క ఇంటి దేవానందం "ఏసుప్రభువు భగవంతు" డంటాడు. ఆయన ఎల్లాంటి రోగులైనా చేతితో తాకగానే వాళ్ళ రోగాలన్నీ మటుమాయమయ్యేవిట! మరి తన కుంటికాలు మామూలు కాలుగా చేయమని అడక్కూడదూ! ఏమిటో వాళ్ళకి ఏమీ జ్ఞాపకాలు వుండవు కాబోల్ను. ఆ దేముడు మాట్లాడేప్పుడే అన్నీ అడిగి తీసుకోవాలి. మళ్ళీ నిద్రలో పడితే ఎంతకీ లేవడు. అమ్మ నిద్రపోకుండానే తనకి కావల్సినవన్నీ చేగోడీలు అడిగి దాచుకోవటంలా? అల్లాగే దేముడు మెలుకువగా వున్నప్పుడే మనకి కావల్సినవన్నీ అడిగి తీసుకోవాలి. కోరికలన్నీ తీరుస్తాడన్నదిగా అమ్మ! ఇంటికి వచ్చాక ఆశా అరుగుమీద నించుంది. తల్లి లోపలికిపోయి పని చూసుకుంటున్నది. ఆకలిగా వున్న సూర్యుడు ఆకాశంమీదికి తొందర తొందరగా పరుగెడుతున్నాడు. పోస్టుమేన్ ఒక కవరు ఆశా నించున్న అరుగుమీదకు గిరాటెట్టి సైకిలుమీద తుర్రుమని వెళ్ళిపోయాడు. కవరు చేతిలో పుచ్చుకుని లోపలికి పరుగెత్తింది ఆశా.

"అమ్మా! అమ్మా! ఉత్తరం వచ్చిందే" అన్నది. తల్లి ఆత్రంగా కవరువిప్పి చదువుకుంది. సంతోషంతో ఆమె కళ్ళు మెరిశాయ్.

"ఎవరు వ్రాశారే ఉత్తరం?"

"మీనాన్న!"

ఆశాకి జ్ఞాపకం వచ్చింది. ఒకరోజు తెల్లవారకట్టే లేచి నాన్న ఎక్కడికో వెళ్ళిపోయాడు. నాన్న వెళ్ళిపోతుంటే అమ్మ నాన్న కాళ్ళకు వంగి దండం పెట్టింది.

"నాన్న ఎక్కడికెళ్ళారే?"

"యుద్ధం చేయటానికి వెళ్ళారు తల్లీ!" అన్నది. తల్లికి వంట చేయటం అయిపోయిందని గమనించింది ఆశా. ఇంక స్థిమితంగా మాట్లాడుతుంది.

"రామరావణ యుద్ధం అయిపోయింది కదే? ఇంకా యుద్ధం ఎక్కడ?"

"ఆ యుద్ధాలు మనం పుట్టకముందే అయిపోయాయి తల్లీ! ఇది ఇంకోటి. మన ప్రాణాలమీదకు వచ్చిపడింది"

యుద్ధాలెప్పుడూ రాక్షసులకీ, దేవతలకీ అవుతాయని ఆశా బళ్ళో మేష్టారు చెప్పారు. అంచేత దానికింకో సందేహం వచ్చింది.

"అమ్మా! మనం రాక్షసులమా, దేవతలమా!"

"ఎందుకు!" నిర్ఘాంతపోయింది తల్లి.

"దేవతలమైతే, యుద్ధంలో జయం వస్తుంది"

"మనం దేవతలమే తల్లీ! ఆ చైనా వాళ్ళే రాక్షసులు" అన్నది.

"చైనావాళ్ళంటే మామయ్యా?" అన్నది ఆశా. పట్నంనించి వచ్చే మామయ్య పొట్టిగా, లావుగా, తెల్లగా వుండేవాడు. చీమలాంటి సన్నటి కళ్ళు! చైనావాడిలా వుంటాడు. "మీ పట్నం మామయ్య" అనేవాడు నాన్న. అయితే మామయ్య మంచాడే. వచ్చినప్పుడల్లా బోలెడన్ని చాకలెట్లు తెచ్చేవాడు? ఎందుకని నాన్న యుద్ధానికి వెళ్ళినట్లు!"

"ఛీ ఛీ! మామయ్యకాదమ్మా! చైనా వాళ్ళు. మన శత్రువులు. హిమాలయాలని మంచుకొండలున్నాయి. అక్కడకొచ్చి పోట్లాడుతున్నారు"

"ఓ! హిమాలయాలా! నాకు తెలుసులేవే. శివుడి అత్తారిల్లు కదూ" పెద్ద తెలుసున్నదానిలా అన్నది ఆశా.

"అవును"

"అయితే నాన్న ఎందుకు? అక్కడ బోలెడంతమంది ఋషులూ, దేవతలూ, శివుడూ వున్నారుగా!"

"నాన్న ఒక్కరేకాదమ్మా! నాన్నలాంటి వాళ్ళు చాలామంది వెళ్ళారు"

"నాన్నకూడా రాముడులాగే వుట్టి పిరికి అన్నమాట. అంత దేముడైన రాముడు రావణుడిమీద యుద్ధం చేయటానికి కోతుల్ని సాయం తీసుకువెళ్ళాడు. అమ్మా! కోతులయితేనేనయం. మనుష్యులపై కెగిరి కళ్ళూ ముక్కూ పీకేస్తాయ్. మనుష్యులేం చేయలేరు. అందులో మన రిక్షా వీరాయి అయితే ముందే పడిపోతాడు. మొన్న రిక్షా వీరాయిని ఆ దుండుముక్క భాగవతారు ఇలా తోసేసరికి అల్లా పడిపోయాడు వీరాయి. తల దగ్గిర రక్తం కారింది కూడా. అమ్మా! చైనా వాళ్ళు భాగవతారులా వుంటారు కదూ"

"అల్లాగే వుంటారు"

"ఆ మంచుకొండల్లో ఎల్లా వుంటారే వాళ్ళు. ఐస్ ఫ్రూట్ ముక్క కాలిమీద పడితే తిమ్మిరెక్కిపోతుంది కదా!" నాన్న మీద జాలివేసింది ఆశాకి.

"వున్నిరగ్గులు కప్పుకుంటారమ్మా వాళ్ళు!"

"అక్కడున్న దేవతలూ, శివుడూ, పార్వతీ కూడా వున్నిరగ్గులు కప్పుకుని [illegible] తొడుక్కోవాలి కాదుటే మరీ"

"కప్పుకుంటారులేవే!"

"అయితే తన కళ్ళముందు ఇంత యుద్ధం జరుగుతున్నా చూస్తూ పూరుకుంటాడేమే శివుడు? తన మూడోకన్ను తెరిస్తే, వాళ్ళంతా కాలి మసైపోతారు కదే" దాని ప్రశ్నలకి జవాబులు చెప్పటం సామాన్యం కాదు. చెప్పినకొద్దీ అడుగుతుంది.

"అందుకనే తల్లీ! ఈ పూజలన్నీ. గాఢనిద్రలో వున్న భగవంతుని మేల్కొల్పటానికే ఈ ఆవేదనా, ఈ ఆరాధనా" ఏదో బాధతో అన్నది తల్లి.

"అయితే శివుడుకూడా నిద్రపోతున్నాడా?"

"అవును తల్లీ!"

"శివుడు వెచ్చని రగ్గులో దూరి నిద్రపోతున్నాడన్నమాట. వెచ్చగా కప్పుకుంటే లేవబుద్ధవుతుందా అమ్మా! నాకయినా అంతే. బడికి టైమయిపోతున్నా లేవబుద్ధవదు. ఈ దేముళ్ళందరూ వుట్టి బద్ధకస్తులే బాబూ! శివుడు యుద్ధం జరుగుతోన్నా, నిద్రలేవడు. మన కోవెల్లో దేముడు పూజార్లు ఎంత గొంతులు చించుకుని పద్యాలు చదివినా నిద్రలేవడు. దేవానందం వాళ్ళ ఏసు ప్రభువుకూడా ప్రతి ఆదివారం గట్టిగా పాటలు పాడినా నిద్రలేవడు"

"తప్పమ్మా! నిష్ఠగా మనం దేముణ్ణి ప్రార్థించితే తప్పకుండా నిద్రలేస్తాడు. అడిగినవన్నీ ఇస్తాడు" అన్నది ఆశా తల్లి.

"నిజంగానా!"

"నిజం"

ఆశా ఆలోచించింది. తను నిష్ఠగా ప్రార్థించాలన్నమాట. వాకిట్లోకి పోయి నించుంది. దేవాలయంలోంచి భక్తులు ఇళ్ళకు పోతున్నారు. చేతుల్లోని పళ్ళెరాల్లో, అరటిపళ్ళూ కొబ్బరి చిప్పలూ వున్నాయి. ఆశా కళ్ళు మూసుకొని రెండుచేతులూ జోడించింది.

"భగవంతుడా! త్వరగా నిద్ర లేచిరా! అక్కడ నాన్న చైనావాడిని చావగొట్టేటట్టు చెయ్యి! తర్వాత దేవానందం కుంటికాలు పోగొట్టు. మరేమో బట్యాల మాష్టారి చెముడుకూడా నయంచెయ్యి! ముష్టివాళ్ళక

---

● "నాలుగు కాళ్ళుండి నడవలేని దేది?"
"కుర్చీ."

దరికీ అన్నాలు పెట్టు! దేముడా నిద్ర లేచినా!" అని భక్తిగా ప్రార్థించింది. "ఇవ్వాళ ఒక్కరోజు. రేపు తెల్లవారేసరికి దేముడు నిద్రలేచి, తను కోరిన కోరికలన్నీ తీర్చేస్తాడు" అని అనుకుంది ఆశా. ఆ నిశ్చింతతో ఆరాత్రి హాయిగా నిద్రపోయింది చిన్నారి ఆశా.

మర్నాడు ప్రాతఃకాలం దేవాలయం లోని జేగంటల గణ గణలకి వులిక్కిపడి లేచింది ఆశా. కళ్ళు నులుముకుంటూనే రోడ్డు మీదకు వచ్చింది ఆశా. దేవానందం కుంటు కుంటూ బజారుకు కావిళ్ళు పోతున్నాడు అరే! వాటికాలు బాగుచెయ్యలేదే దేముడు? చూసి ఆశ్చర్యపోయింది ఆశా. తెల్లవారి నందుకు సూచనగా చెట్లమీద పక్షి పిల్లలు ఆకలితో కిచకిచమంటున్నాయి ఆశా గబ గబా పోయి దేవాలయం ఎదుట నిలుచుంది. దేవాలయం సందడిగా వుంది. వచ్చేవాళ్ళు వస్తున్నారు. పోయేవాళ్ళు పోతున్నారు. బిచ్చగాళ్ళు యథాప్రకారం "అమ్మా ధర్మం! బాబూ ధర్మం!" అంటూ అడుగుతున్నారు. వాళ్ళముందు పరిచిన గుడ్డల్లోకి పరీక్షగా చూసింది ఆశా. అన్నం కాదుకదా గుప్పెడు బియ్యమైనా లేవు. గిరుక్కుమని వెనక్కి తిరిగింది ఆశా. ఇంటికి వచ్చేస్తూంటే చెట్టు క్రింద మామ్మ. బటా జీలి గంప క్రిందికి దించుకుంటున్నది. ఆశా మనస్సులో ఆఖరి ఆశ మెరిసింది. గబగబా ముసలమ్మ దగ్గరి కెళ్ళి "మామ్మా! వొచ్చాను" అన్నది మెల్లిగా.

మామ్మ మాట్లాడలేదు.

"నేను వొచ్చాను మామ్మా!" గట్టిగా అరిచింది ఆశా.

"అల్లాగా; ఎవరూ? కళ్ళు అనటం లేదే పిల్లా!" అంది మామ్మ. నిర్ఘాంత పోయింది ఆశా. చెముడుతోబాటు గుడ్డి తనంకూడా వచ్చిందన్నమాట. మూగగా ఇంటికి వెళ్ళేసరికి తల్లి వెతుక్కుంటూ గుమ్మంలో నించుంది. ఆశాని చూడగానే-

"ప్రొద్దుటే ఎక్కడికెళ్ళావే తల్లీ! పాలైనా త్రాగలేదు. ముఖం కడుక్కు న్నావా?" అన్నది ప్రేమగా.

తల్లి కాళ్ళని చుట్టేసుకుని బావురుమన్నది ఆశా. తల్లిని చూడగానే ఎక్కడలేని దుఃఖం వొచ్చింది ఆశాకి. తల్లి తను నిష్ఠగా ప్రార్థిస్తే దేముడు లేచి, అడిగినవన్నీ ఇస్తాడన్నది. అదంతా అబద్ధం అని తేలిపోయింది. అంద రికీ తనంటే ముద్దు వస్తుందే! ఇంటికెవరు వచ్చినా "చిన్నారి ఆశా!" అంటూ తన నెత్తుకుని ముద్దులాడుతూ చేతిలో బోలెడన్ని పిప్పరమెంట్లు పోస్తారే. అల్లాంటి తను దేముడి కెందుకు ముద్దు వేయలేదు. తన కన్న నిష్ఠగా ప్రార్థించిన వాళ్ళెవరు?

"ఏమిటే తల్లీ! ఏమయింది?" గాబ రాగా తల్లి ఆశాని ఎత్తుకుని హృదయానికి హత్తుకుంటూ అడిగింది.

ఆశా తల్లి కంఠాన్ని కౌగలించుకుని,

"అమ్మా! దేముడు నిద్ర లేవలేదే! నేను పిలిచినా నిద్ర లేవలేదే!" అంటూ బిగ్గరగా ఏడిచేసింది.







# మహా మహుల మొదటి మాటలు

పువ్వు పుట్టగానే పరిమళించవచ్చు గాని, గొప్పవాళ్ళు పుట్టగానే వారి గొప్పదనం గుబాళిస్తుందా?

గొప్పవాళ్ళు పుట్టగానే మాట్లాడగలిగితే ఏం మాట్లాడి వుంటారో, అలాగే వాళ్ళు చనిపోయేక్షణంలో ఏం మాట్లాడి వుంటారో ఊహించి వ్రాయడం ఒక సారస్వతక్రీడ. దీన్ని కొంతకాలం క్రిందట "న్యూస్టేట్స్ మన్" వారపత్రిక పోటీగా నిర్వహించింది.- ఈ క్రీడలో విశేషమేమిటంటే; ఒక్క వాక్యంలో ఆ ప్రముఖుల జీవితంలోని విశే షమంతా వ్యక్తంకావాలి.

తెలుగు రచయితలలో ప్రసిద్ధులైన కొం దరి మొదటి మాటలను బుచ్చిబాబుగారు ఊహించి వ్రాశారు. (కొందరి చివరి మాట లుకూడా వారు వ్రాశారు. ఉదాహరణకు: కందుకూరి వీరేశలింగం: "ఒక్క వెధవని వుండనివ్వను—స్వర్గంలో." గిడుగు రామ మూర్తి: "నేను మరణించుచుంటినని ఏ ప్రజయున్ దలంపనవసరంబులేదు' అని అనను నే చస్తున్నా. దగ్గరగారా. చెవులో చెప్పు. పైన అరసున్న లుంటాయా?"— అడివి బాపిరాజు: "కథ కంచికి, మనమిం టికి.")

ఇక కొందరి మొదటిమాటలు. రాయ ప్రోలు సుబ్బారావు; "అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-" (పుట్టగానే ఆయన ఏడుపు.)

దీని కాధారం:

"ఏ ప్రఫుల్ల పుష్పంబుల నీశ్వరునకు-పూజసల్పితినో యిందు పుట్టినాడ - కలద యేని పునర్జన్మ కలుగుగాక- మధుర మధు రంబయిన తెన్గు మాతృభాష"

విశ్వనాథ సత్యనారాయణ: (మంత్ర సానిని సంబోధిస్తూ,)

"ఓహో కిన్నెరసాని!"

(జననం శీతాకాలంలో అయితే)

"హా హా హూహూ"

ముని మాణిక్యం: "మనం ఇంకా ఇరవై యేళ్ళదాకా చీర కొనక్కర్లేదు.— కాంతానికి."

చలం; (మంత్రసానితో) పో, లేచి పో. డాక్టర్‌తో

మొక్కపాటి: "బార్ - బార్ - బార్" (అని ఏడుపు) మూలం: బారిష్టర్ పార్వ తీశం.

నండూరి సుబ్బారావు: "ఎనక జల్మ ములో ఎవరమో"

ఉన్నవ లక్ష్మీనారాయణ; (చుట్టూ చూసి) "ఏమిటీ మాలపల్లి?"

భమిడిపాటి కామేశ్వరరావు:

"ఎప్పుడూ ఇంతే."

కృష్ణశాస్త్రి: "వెక్కి వెక్కి రోదిం తును విసుపులేక — ఏడ్వలేక ఏడ్వలేక ఏడ్చుచుంటి."

* * *

ఇంతకీ బుచ్చిబాబుగారు పుట్టినప్పుడు ఏమని వుంటారు?:(అప్పటికి రేడియో వుండి వుంటే) "ఏమిటీ కాకి గోల?"